ఉచిత బ్యాంకింగ్ కోర్సులకు దరఖాస్తులు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20: ఆర్ఆర్‌బీ, ఎస్సెస్సీ, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సులకు సంబంధించి ఉచిత కోచింగ్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆర్.ఇందిర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని టీజీబీసీ స్టడీ సర్కిళ్లలో ఉచిత కోచింగ్ ప్రారంభం అవుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు అన్‌లైన్‌లో WWW.TGBCSTUDY CIRCLE.CGG.GOV.IN ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష 50వేల లోపు పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థులు ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నం. 040-24071178 లో సంప్రదించాలని అన్నారు.

ప్రజల ఆస్తులను అమ్మితే ఊర్కునేది లేదు

- గుడి, బడి భూములను అమ్ముతారా...?
- హౌసింగ్ లే అవుట్ ప్రకారం, 10% కమ్యూనిటీ స్థలాలు చూపండి
- ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరిక

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 20: కేపీహెచ్‌బీ కాలనీలో గుడి, బడి భూములను అమ్ముకునే పనులను కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని, హౌసింగ్ బోర్డు లే అవుట్ ప్రకారం కమ్యూనిటీ అవసరాల కోసం వదలిన 10 శాతం స్థలాలను ప్రజలకు చూపించాలని, ప్రజల ఆస్తులను అమ్ముతే ఊరుకునేది లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీలోని గోవర్ధనగిరి కొండపై హౌసింగ్‌బోర్డు అధికారులు సీజ్ చేసిన వేణుగోపాల స్వామి కల్యాణ మండపాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేపీహెచ్‌బీ కాలనీలో 30 ఏండ్ల క్రితం నిర్మించిన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపాన్ని హౌసింగ్ బోర్డు అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడం బాధాకరమన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, సమాచారం కూడా లేకుండా, పంచనామా నిర్వహించకుండా కల్యాణ మండపాన్ని సీజ్ చేశారని, దీంతో భక్తులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో ప్రభుత్వ పాఠశాల కోసం కేటాయించిన స్థలంలో బోర్డులు ఎందుకు పాతారో? అర్థం కావడం లేదన్నారు. కాలనీ 5వ ఫేజ్ సమీపంలో చర్చీ కోసం కేటాయించిన స్థలంలో కూడా హౌసింగ్ బోర్డు అధికారులు బోర్డులు పాతారన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ – గోవర్ధనగిరి కొండపై సీజ్ చేసిన వేణుగోపాలస్వామి కల్యాణ మండపాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

ప్రజల సొత్తును అమ్మితే ఊరుకోం...

కేపీహెచ్‌బీ కాలనీలో గుడి, బడి, చర్చీలు, ఇతర కమ్యూనిటీ అవసరాల కోసం వదలిన ఖాళీ స్థలాలను అమ్ముకునేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కేపీహెచ్‌బీ కాలనీలో హౌసింగ్ బోర్డు లే అవుట్ ప్రకారం, కమ్యూనిటీ అవసర కోసం వదలిన 10 శాతం ఖాళీ స్థలాలను ప్రజలకు చూపించాలని, తర్వాతే మిగిలిన స్థలాలను అమ్ముకోవాలన్నారు. కాలనీలో అమ్మకానికి పెట్టిన స్థలాలను జీవో నం.6 ప్రకారం పక్కన ఉన్న స్థల యాజమానులకు విక్రయించాల్సి ఉండగా, ప్రభుత్వం 3, 5, 10 గజాల స్థలాలను సైతం వదలకుండా వేలం పాట పెట్టడం సరికాదన్నారు. కాలనీలోని ఖాళీ స్థలాలను మార్కెట్ ధరలకు మించి గజం రూ.1.25 లక్షలు నిర్ణయించడం సరికాదని, పేద ప్రజలు కొనుగోలు చేసేలా ప్రభుత్వ ధర ప్రకారం, 26 వేలకే గజం చొప్పున విక్రయించాలన్నారు. గతంలో కాలనీలో 1, 2, 3, 9వ ఫేజ్‌లలో స్థలాలను కోర్టులో పోరాడి సాధించుకుని, పార్కులుగా, క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి చేశామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే, ప్రజా సమస్యలను పక్కన పెట్టి భూములను అమ్ముకునే పనులను చేపట్టిందని విమర్శించారు. ప్రజల ఆస్తులను అమ్మి, కోట్లాది రూపాయాలు దండుకునే దుర్మార్గపు ప్రయత్నాన్ని ప్రజలందరితో ఏకమై అడ్డుకుంటామని, ప్రభుత్వం ధోరణి మార్చుకోకపోతే..., ఈ నెల 24న జరిగే వేలం పాటను అడ్డుకుంటామని ఎమ్మెల్యే మాధవరం హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, కో ఆర్డినేటర్ సతీశ్ ఆరోరా, డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, సాయి బాబా చౌదరి, శ్యామల రాజు, రాజేశ్, పీఎల్ ప్రసాద్, సాయి, ఆయా కాలనీల బీఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనలో మన్నన్‌కు కేటీఆర్ అభినందన

కేటీఆర్‌ను కలిసిన డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్ ఖాన్

20 వేల ఉద్యోగాలు లభించేలా చేసిన మన్నన్‌ను ప్రశంసలు తెలిపిన నాయకులు

మన్నన్‌ఖాన్‌ను సత్కరించి అభినందించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

అబిడ్స్, జనవరి 20: డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్‌ఖాన్ ఇంజనీర్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మర్యాద పూర్వకంగా కలిశారు. డెక్కన్ బ్లాస్టర్స్ ద్వారా మన్నన్‌ఖాన్ ఇప్పటి వరకు అనేక జాబ్ మేళాలను నిర్వహించి ఇప్పటి వరకు దాదాపు 20 వేల మంది వరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించేలా కృషి చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇంజనీర్ అయిన మన్నన్‌ఖాన్‌ను అభినందించి, ముందుముందు మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించి ఉద్యోగావకాశాలు లభించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మన్నన్‌ఖాన్ మాజీ మంత్రి కేటీఆర్ అశీస్సులు తీసుకున్నారు. అనంతరం, మన్నన్‌ఖాన్ మాట్లాడుతూ నిరుద్యోగ విద్యార్థులను ఆదుకోవాలనే సంకల్పంతో డెక్కన్ బ్లాస్టర్స్‌ను స్థాపించి వందలాది జాబ్ మేళాలను నిర్వహించి వేలాది మందికి ఉద్యోగాలు లభించేలా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ మసియుల్లాఖాన్, ప్రముఖ సంఘ సేవకులు రాజేంద్రసింగ్ ఠక్రాల్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోఫియా పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

సిటీబ్యూరో, జనవరి 20(నమస్తే తెలంగాణ): ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.ఆశన్న సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. www.tgbcstudycircle.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆదాయం పట్టణ ప్రాంతంలో 2 లక్షల లోపు ఉండాలని చెప్పారు. ఫిబ్రవరి 9 వరకు అవకాశం ఉందని వివరించారు. మరింత సమాచారం కోసం ఫోన్ నం. 040-24071178ను సంప్రదించాలని కోరారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

సిటీబ్యూరో, జనవరి 20(నమస్తే తెలంగాణ): కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణికి 1415 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో రేషన్ కార్డులు, పింఛన్లు, ఇండ్ల కోసమే అధికంగా వచ్చాయి. అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 1272 దరఖాస్తులు అందాయని అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి తెలిపారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పరిశీలించి వేగవంతగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఈ వెంకటాచారి, ఆర్డీఓలు రామకృష్ణ, జిల్లా అధికారులు ఆశన్న, డీఈఓ రోహిణీ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ క్రీడాకారుల ఎంపిక

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20: రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 2024-25 రాష్ట్ర సివిల్ సర్వీసెస్ క్రీడాకారుల ఎంపికకు అలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారని జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 21వ తేదీన జిల్లా స్థాయి ఎంపికకు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 23, 24వ తేదీలలో రాష్ట్ర స్థాయి ఎంపికలు నగరంలో జింఖానా గ్రౌండ్స్, ఎల్‌బీ స్టేడియంలో నిర్వహిస్తారన్నారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టెబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయింట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, ఖోఖో, యోగాలలో స్త్రీ, పురుషులకు ఎంపికలు జరుగుతాయని, ఇతర వివరాలకు కలెక్టరేట్‌లోని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

షెల్టర్ హోం నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 20(నమస్తే తెలంగాణ): షెల్టర్ హోం (ట్రాన్స్ జెండర్స్) నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వికలాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సాధికారిత శాఖ సంచాలకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హత, ఆసక్తి కలిగిన స్వచ్ఛంద సంస్థలు ఈ నెల 27లోగా దరఖాస్తులను మలక్‌పేట, నల్గొండ ఎక్స్ రోడ్, హైదరాబాద్‌లోని కార్యాలయంలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నం. 040-24559048లో సంప్రదించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్ పార్టీలో చేరిన బండ్లగూడ నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తిక్ రెడ్డి

బండ్లగూడ, జనవరి 20: ఏడాది కాలంలోనే కాంగ్రెస్ పాలనపై విసుగు చెందిన నాయకులు ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు మళ్లుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పటోళ్ల కార్తిక్ రెడ్డి పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో కార్తిక్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇక నుంచి బీఆర్ఎస్ పార్టీలో అనేక మంది చేరుతారన్నారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ గంగాని రవి కుమార్, జి.మహేందర్, బాబు రావు, శ్వేత, స్వరూప, జ్యోతి ఉన్నారు.

మహిళా పెన్షనర్లకు నగదు రహిత వైద్య సదుపాయాలు అందించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్స్ ఫోరం చైర్‌పర్సన్ ఆర్.ఉమాదేవి

సమావేశంలో మాట్లాడుతున్న ఉమాదేవి

ఖైరతాబాద్, జనవరి 20: రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన విశ్రాంత మహిళా ఉద్యోగులకు నగదు రహిత వైద్య సదుపాయాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్స్ ఫోరం చైర్‌పర్సన్ ఆర్.ఉమాదేవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2016 ప్రారంభించిన తమ ఫోరంలో వెయ్యి మందికిపైగా సభ్యులున్నారన్నారు. వయస్సు పైబడిన తరుణంలో అనారోగ్య సమస్యలు రావడం సాధారణమని, అయితే, వారి ఆరోగ్యానికి భరోసా కల్పించేలా హెల్త్ కార్డులు అందించాలన్నారు. మార్చి 6న మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఆ దినోత్సవానికి ప్రభుత్వ కానుకగా తమకు అందించాలని ఆమె కోరారు. సమావేశంలో కో చైర్‌పర్సన్ కె.ధనలక్ష్మి, కన్వీనర్ ఎస్ఎంఎల్ నాగమాంబ, వైస్ చైర్‌పర్సన్లు నాగమణి రెడ్డి, జానకి, కో కన్వీనర్లు భాగ్యలక్ష్మి, జి.లక్ష్మి, కోశాధికారి డి.జ్యోతిశ్రీ, డి.వరూధిని తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే జవహర్‌నగర్‌కు రూపురేఖలు

- గత ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.300 కోట్లతో అభివృద్ధి
- కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్పొరేషన్ అభివృద్ధికి కుంటుపడింది
- సమస్యల వలయం జవహర్‌నగర్ - ప్రజలకు తీవ్ర అవస్థలు
- తెలంగాణ ఉద్యమకారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి

జవహర్‌నగర్, జనవరి 20: బీఆర్ఎస్ హయాంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ రూ.300 కోట్లతో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా రూపాయి కూడా కార్పొరేషన్‌కు కేటాయించి అభివృద్ధి చేసిన పాపాన పోలేదని, సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతోనే జవహర్‌నగర్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలంగాణ ఉద్యమకారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ హయాంలో జవహర్‌నగర్ అభివృద్ధి జరగలేదని 'సోషల్ మీడియా'లో అసత్య ప్రచారాన్ని తిప్పి కొడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జవహర్‌నగర్ అంటేనే అమ్మో..! అని భయపడే ప్రజలు... బీఆర్ఎస్ హయాంలో జవహర్‌నగర్‌ను జూబ్లీహిల్స్ తరహాలో అభివృద్ధి చేసి తెలంగాణలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. ఈ ఘనత ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్యకే దక్కుతుందన్నారు. దాహార్తితో ప్రజలు అరిగోస పడేవారని.. మాజీ సీఎం కేసీఆర్ విజన్‌తో జవహర్‌నగర్‌లోని కొన్నేండ్ల నాటి నీటి గోసను శాశ్వతంగా మాయం చేసి ప్రతి ఇంటిని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌ను ఉచితంగా అందించిన భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు. కార్పొరేషన్ అభివృద్ధిలో కాంగ్రెస్ నాయకులు అవాకులు చివాకులు పేలితే ఊరుకోబోమని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి చూపిస్తామని సవాల్ విసిరారు. కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే సంతోషిస్తామని, కానీ, రూపాయి నిధులు తేలేని కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మక అవార్డులు జోయలుక్కాస్ సొంతం

సిటీబ్యూరో, జనవరి 20(నమస్తే తెలంగాణ): ప్రముఖ జువెలరీ సంస్థ జోయలుక్కాస్ 2025 సంవత్సరానికి గాను రిటైల్ జువెల్లర్ ఎండీ అండ్ సీఈవో అందించిన అవార్డుల్లో ప్రతిష్టాత్మక రెండు అవార్డులు గెలుచుకుంది. ముంబైలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ థామస్ మాథ్యు ఈ అవార్డులు అందుకున్నారు. జోయలుక్కాస్ సంస్థ సాధిస్తున్న ప్రగతికి నిదర్శనంగా బెస్ట్ స్ట్రాటజిక్ అండ్ ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ 2025, నేషనల్ రిటైల్ చైన్ ఆఫ్ ద ఇయర్ 2025 అవార్డులు సాధించిందని సంస్థ చైర్మన్ అండ్ ఎండీ జోయ్ అలుక్కాస్ ఆనందం వ్యక్తం చేశారు.

ఎంఎల్ఆర్ఐటీలో ఐ ట్రిపుల్ ఈ ఆర్‌ఏఎస్ చాప్టర్ ప్రారంభం

ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో ఈఐ ట్రిపుల్ఈ ఆర్‌ఏఎస్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆస్ట్రేలియా ప్రొఫెసర్ ఆడ్ బిల్లర్స్, ఎంఎల్ఆర్ఐటీ డైరెక్టర్ శ్రేయారెడ్డి తదితరులు

దుండిగల్, జనవరి 20: నగర శివారు, దుండిగల్‌లోని మల్రెడ్డి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలలో సోమవారం ఐఈఈఈ రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ (ఆర్ఏఎస్) స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్‌ను ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆస్ట్రేలియాకు చెందిన ప్రొఫెసర్ ఆడ్ బిల్లర్స్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐఈఈఈ, ఆర్ఏఎస్ హైదరాబాద్ విభాగం చైర్మన్ డా. సుదర్శన్ జయబాలన్, ఎంఎల్ఆర్ఐటీ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శ్రేయారెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డా. ఎస్‌వీఎస్ ప్రసాద్, ఐఈఈఈ ఆర్ఏఎస్ చాప్టర్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ మనోజ్‌లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ ఫౌండర్ సెక్రటరీ, మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఐ ట్రిపుల్ఈ ఆర్ఏఎస్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ప్రారంభోత్సవం ఎంఎల్ఆర్ఐటీ కళాశాల విద్యార్థుల సాంకేతిక పురోగతి, నైపుణ్యాలను పెంపొందిస్తుందని, తద్వార కొత్త శకానికి నాంది పలికినట్టైందన్నారు. ఇంజినీరింగ్, సాంకేతికతలో అత్యుత్తమ కేంద్రంగా ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ఖ్యాతిని మరింత పెంచిందని, ఇప్పటికే అత్యుత్తమ ప్లేస్మెంట్స్, భారీ స్థాయిలోవార్షిక ప్యాకేజీలను తమ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు సాధిస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ డైరెక్టర్ శ్రేయారెడ్డి, ఐక్యూసీ డీన్ డా. రాధికాదేవి, ఈసీఈ విభాగాధిపతి డా. ఎస్‌వీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

నియో పోలిస్‌లో రిజర్వాయర్‌కు ప్రణాళికలు

కోకాపేట్, నియో పోలిస్ ప్రాంతాల్లో పర్యటించిన హెచ్ఎండీపీ కమిషనర్ సర్ఫరాజ్, జల మండలి ఎండీ అశోక్ రెడ్డి

సిటీబ్యూరో, జనవరి 20(నమస్తే తెలంగాణ): నియో పోలిస్, కోకాపేట్ ప్రాంతాల్లో భవిష్యత్‌లో నీటి అవసరాల దృష్ట్యా రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని, గోదావరి-2 ప్రాజెక్ట్ నుంచి నీటిని తీసుకొని ఖానాపూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు తరలించడానికి, నియోపోలిస్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పంప్ హౌజ్, స్థానిక అవసరాల కోసం రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసే దిశగా జల మండలి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు హెచ్ఎండీపీ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి జల మండలి ఎండీ అశోక్ రెడ్డి సోమవారం కోకాపేట్, నియో పోలిస్ ప్రాంతాల్లో పర్యటించారు. ఆ తర్వాత ఖానాపూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను పరిశీలించిన అశోక్ రెడ్డి మంజీరా, కృష్ణా, గోదావరి పథకాల ద్వారా ఎక్కడి నుంచి వచ్చే నీటినైనా ఇక్కడ నుంచి గ్రావిటీ ద్వారా నగరానికి సరఫరా చేసే అవకాశం ఉన్నందున భవిష్యత్ అవసరాల కోసం రిజర్వాయర్, నీటి శుద్ధి కేంద్రాలు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అనంతరం, గండిపేట్ నుంచి ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్ వరకు ఉన్న కాండ్యూట్‌ని అశోక్ రెడ్డి పరిశీలించారు. కాండ్యూట్‌కు రెండువైపులా మెయింటెనెన్స్ రోడ్లు ఉన్నందున ఆ భాగం వరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడక్కడ జరుగుతున్న కాండ్యూట్ లీకేజిలను గమనించి, వెంటనే వాటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా కాండ్యూట్ కబ్జాకు గురైనట్లు గమనిస్తే జల మండలి విజిలెన్స్ అధికారుల సాయంతో అవి తొలగించాలని సూచించారు. కోకాపేట గ్రామంలోని జల మండలి రిజర్వాయర్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ప్రెజర్ ఫిల్టర్స్‌ను జల మండలి అధికారులు పరిశీలించారు. ఫిబ్రవరి 15లోపు ఈ నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, ఈ ఫిల్టర్స్ ద్వారా నేరుగా కాండ్యూట్ నుంచి నీటిని సేకరించి వాటిని శుద్ధి చేసి పరిసర ప్రాంతాలకు సరఫరా చేసే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. వేసవి అవసరాల కోసం ఈ ప్రాంతంలో ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్మాణానికి కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పర్యటనలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎం రవీందర్ రెడ్డి, జీఎంలు, డీజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నియో పోలిస్‌లో రిజర్వాయర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పరిశీలిస్తున్న జల మండలి ఎండీ అశోక్ రెడ్డి, హెచ్ఎండీపీ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేలా చర్యలు

మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో, జనవరి 20: అర్హులైన వారందరికి రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తితో పాటు పౌరసరఫరాల శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో మంత్రి పొన్నం వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాటాడుతూ, రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ కార్డులు ఇస్తామన్నారు. ఇందిరమ్మ పథకాన్ని ఇండ్ల స్థలం ఉన్నవారితో పాటు స్థలం లేనివారికి వర్తించేలా చూస్తామని, వార్డు సభల్లో వచ్చిన దరఖాస్తులతో పాటు గతంలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవి కిరణ్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2న కర్ణాటక యూనివర్సిటీ పీజీ అడ్మిషన్స్ ముగింపు

ఖైరతాబాద్, జనవరి 20: సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటకలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియ ఫిబ్రవరి 2న ముగుస్తుందని విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.లింగమూర్తి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్స్ జరుగుతున్నాయని, ఎంఏ (కన్నడ, హిందీ, ఇంగ్లిష్, హిస్టరీ, లింగ్విస్టిక్స్, ఎకనామిక్స్) ఎంఎస్‌డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ, ఎం.కాం, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంటెక్, ఎంఏ (మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం), ఏఎల్ఎం, ఎంఈడీ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. నిర్దేశిత తేదీలోగా అడ్మిషన్లు పొందాలని కోరారు. త్వరలో